# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA


గిన్నిస్ బుక్‌లోకి

## మెగాస్టార్



156 సినిమాలు.. 537 పాటలు.. 24వేల స్టెప్పులతో రికార్డు

చిరంజీవికి విశిష్ట గౌరవం › 12

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


సోమవారం MONDAY 23.9.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 109 ‖ వెల (Price) రూ.6.50


షష్ఠి

సోమవారం, సూర్యోదయం: 6-05, సూర్యాస్తమయం: 6-11. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి పగలు 3-51 వరకు. నక్షత్రం: రోహిణి రాత్రి 10-07 వరకు. వర్జ్యం: పగలు 2-26 నుంచి పగలు 3-58 వరకు, పునర్ వర్జ్యం: తెల్లవారుజామున 3-41 నుంచి తెల్లవారుజామున 5-16 వరకు. రాహుకాలం: ఉదయం 7-36 నుంచి ఉదయం 9-07 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-32 నుంచి పగలు 1-20 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-57 నుంచి పగలు 3-45 వరకు. అమృతకాలం: రాత్రి 7-02 నుంచి రాత్రి 8-34 వరకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## సామాన్యుడి గుండెల్లో హైడ్రా గునపం

'దేవుడా! ఇంత అన్యాయమా! నిన్ను నమ్మి ఓట్లేసి గెలిపిస్తే ఇంత అన్యాయం చేస్తావా రేవంత్? నా కొడుకు లక్షల్లో అప్పులు తెచ్చి రేకుల షెడ్డు నిర్మించుకుని, క్యాటరింగ్ పనులు చేస్తూ అప్పు తీర్చేందుకు రూపాయి రూపాయికి గోసపడుతున్నం. ఇప్పుడు చేయని తప్పుకు శిక్ష అనుభవిస్తున్నం. జీవితాంతం కోలుకోలేని దెబ్బవేశారు. ఈ సర్కారు మా సావుకొచ్చింది.

- ఆదిలక్ష్మి










# దేవుడా.. ఈ సర్కారు మా సావుకొచ్చింది

### హైడ్రా కూల్చివేతల మధ్య సామాన్యుడి ఆక్రందన

- అమీన్‌పూర్, కూకట్‌పల్లిలో మూడు చోట్ల చర్యలు.. నల్లచెరువు కింద 16 ఆక్రమణలు తొలగింపు
- కిష్టారెడ్డిపేటలో 3 కమర్షియల్ భవనాలపై బుల్డోజర్లు.. పటేల్‌గూడలో 25 భవనాలు నేలమట్టం
- కాళ్లావేళ్లా పడినా కనికరించని హైడ్రా అధికారులు.. ఇల్లు కూలి నడి రోడ్డుపైకి నిండు గర్భిణి
- మూడు రోజుల క్రితం ప్రారంభమైన పిల్లల దవాఖాన కూల్చివేత.. సామాన్లకూ సమయమివ్వలే!
- నోటీసులు ఇవ్వకుండానే ఇండ్లపైకి.. నివాసముంటే కూల్చబోమన్న రంగనాథ్ మాట ఉత్తదే!



హైదరాబాద్ సిటీబ్యూరో/కేపీహెచ్‌బీ కాలనీ/పటాన్‌చెరు, సెప్టెంబర్ 22 (నమస్తే తెలంగాణ ): హైడ్రా కూల్చివేతలు సామాన్యుడి బతుకును ఆగం చేస్తున్నాయి. ప్రజాపాలనలో సమయం, సందర్భం లేకుండా దూసుకువస్తున్న హైడ్రా బుల్డోజర్లు వారి జీవితాలను చెల్లాచెదురు చేస్తున్నాయి. చట్టం తమ చుట్టం అన్నట్టు ఉన్నోడికో న్యాయం, లేనోడికి మరో న్యాయం అన్నట్టుగా కూల్చివేతల్లో హైడ్రా ద్వంద్వ వైఖరి కొనసాగిస్తూ వస్తున్నది. తెల్లవారుజామున జనం నిద్ర లేవకముందే సామాన్యుల ఇండ్లు, చిరు వ్యాపారుల దుకాణాలపై హైడ్రా విరుచుకుపడుతున్నది. ఆదివారం సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లోని కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలోని ప్రభుత్వ స్థలాలు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని కూకట్‌పల్లి నల్లచెరువు ఎఫ్‌టీఎల్‌లో › 2వ పేజీలో





ప్రత్యేక కథనం - 5

# జంక్షన్.. టెన్షన్!

## చౌటుప్పల్‌లోనూ 'ట్రిపుల్ ఆర్' భూ మాయ!

### జంక్షన్ విస్తరణతో రెండున్నర రెట్లు పెరిగిన భూసేకరణ
### పాత డిజైన్‌లో 78.. ఇప్పుడు 181 ఎకరాలకు పెంపు!
### ఏపీ వెళ్లేవారి కోసం మాల్స్, మల్టీప్లెక్స్.. సర్కార్ ప్లాన్
### కొత్త అలైన్‌మెంట్‌తో రెండుగా చీలనున్న చౌటుప్పల్

ట్రిపుల్ ఆర్ ఉత్తర, దక్షిణ కూడలి అయిన చౌటుప్పల్ జంక్షన్ విస్తరణను ప్రభుత్వం ఉన్నపళంగా 78 ఎకరాల నుంచి 181 ఎకరాలకు పెంచింది. ఎందుకోసం అనేదానిపై స్పష్టంగా చెప్పకపోయినప్పటికీ.. ఏపీ వెళ్లే ప్రయాణికుల కోసం మాల్స్, మల్టీప్లెక్స్‌లు నిర్మించాలనేది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తున్నది. అందుకు భూముల కోసం పేద రైతులను బలిపెడుతున్నది.

- చౌటుప్పల్ జంక్షన్‌పై ప్రభుత్వ పెద్దల దాగుడుమూతలు
- లబోదిబోమంటున్న రైతులు, భూముల యజమానులు
- 2 నెలలుగా కనపడినవారినల్లా వేడుకుంటున్న బాధితులు
- పెద్దలకోసం మా భూములు లాక్కుంటారా అని ఆగ్రహం
- సీఎంనే అడగండంటూ కోమటిరెడ్డి బ్రదర్స్ సమాధానం!

**విస్తరణను ఆపాలంటూ భూబాధితుల డిమాండ్**

ట్రిపుల్ ఆర్ ఇంటర్‌చేంజ్ కోసం గత ప్రభుత్వం 78 ఎకరాలకే ప్లాన్ పరిమితం చేసింది. కానీ దాంతోపాటు రిఫ్రెష్‌మెంట్ హబ్‌గా మార్చడానికి రేవంత్ సర్కార్ 181 ఎకరాలు సేకరించాలని నిర్ణయించింది. దీనిపై రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కొందరి వినోదం కోసం తమను బజారున పడేయటం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. కొత్త అలైన్‌మెంట్‌తో చౌటుప్పల్ పట్టణం రెండుగా చీలనున్నది. ప్లాన్ మార్పుతో రెండున్నర రెట్లు అధికంగా రైతుల భూములను గుంజుకోవడానికి ప్రభుత్వం సిద్ధమవడంపై నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కోమటిరెడ్డి బ్రదర్స్ తీరుపైనా భూ బాధితులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అలైన్‌మెంట్ మార్పులు తమకు తెలియవంటూ మంత్రి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దాగుడుమూతలు ఆడుతుండటంపై వారు మండిపడుతున్నారు. › 5



**భూమి పోతే సచ్చిపోవుడే..!**

నాకు ఇద్దరు బిడ్డలు. ఉన్నది ఒకటే ఎకరం. వారికి పెండ్లిళ్లు చేసి కట్నం కింద భూమి ఇస్తానని చెప్పిన. ఉన్న భూమి ఇప్పుడు రింగ్ రోడ్డు కింద పోతున్నది. ఏమి చేయాలో అర్థమైతలేదు. భూమి పోతే సచ్చిపోవుడే. నా బిడ్డలకు ఏంచెప్పాల్నో అర్థమైతలేదు. ఇల్లు ఒకటే మిగుల్తది. దాన్ని కూడా అమ్మితే ఇగ రోడ్డు మీద ఉండాల్సిందే.

-మార్గం మల్లయ్య, రైతు, చౌటుప్పల్

ఈ భూదందాకు సంబంధించిన వివరాలు మీ దగ్గర ఉంటే మాకు వాట్సాప్ చేయండి **91827 77711**



## ఫార్మా.. రోజుకో డ్రామా!

- ఫార్మాసిటీపై రేవంత్ సర్కారు డొంకతిరుగుడు!
- రద్దు చేశామంటూ ఒకసారి.. చేయలేదంటూ మరోసారి..!
- మీడియా ముందు చెప్పేదొకటి.. న్యాయస్థానంలో మరొకటి!
- ఫార్మా విలేజ్, క్లస్టర్ అంటూ పూటకో మాట చెప్తున్న సర్కార్
- జిల్లాల్లోనూ ఫార్మా క్లస్టర్లంటూ ప్రభుత్వాధినేత ప్రకటనలు
- అనేకచోట్ల మొదలైన భూసేకరణ
- ప్రాజెక్టు రద్దయితే భూములు తిరిగివ్వాలన్నది నిబంధన › 6
- తేల్చాలని పట్టుబడుతున్న రైతులు



ముఖ్యమంత్రి భార్యకు సృజన్‌రెడ్డి బంధువు కాదు, ఆమెకు స్వయానా సోదరుడని మంత్రి చెప్తున్నారు. భార్య తమ్ముడు బావమరిది కాకుండా ఇంకేమి అవుతాడో పొంగులేటి చెప్పాలి. ఒక్క రూపాయి అవినీతి జరిగినా, రూ.8,888 కోట్ల అవినీతి జరిగినా ఈ చట్టం వర్తిస్తుందనే విషయం ఆయన తెలుసుకోవాలి. ఇప్పటికైనా జరిగిన తప్పును సీఎం ఒప్పుకొని అమృత్ టెండర్లను వెంటనే రద్దు చేయాలి.

- మాజీ మంత్రి కేటీఆర్

# రాజీనామాకు రెడీ

### 'అమృత్'లో అక్రమాలు తేలకపోతే రాజకీయ సన్యాసం
### మంత్రి పొంగులేటి సవాల్‌ను స్వీకరించిన కేటీఆర్

- అమృత్ పథకం టెండర్లలో స్కాం నిజమే
- సీవీసీ లేదంటే హైకోర్టు సీజే దగ్గరికి వెళ్దాం
- ఫైళ్లు ముందుపెట్టి విచారణను కోరుదాం
- తేదీ, సమయం నువ్వే నిర్ణయించి చెప్పు
- మంత్రి పొంగులేటికి కేటీఆర్ ప్రతిసవాల్
- సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ వెన్నుపోటు
- 16% వాటా పంచి 33 శాతమని మోసం
- కాంగ్రెస్‌పై మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (నమస్తే తెలంగాణ): కేంద్ర ప్రభుత్వ పథకమైన అమృత్ టెండర్ల విషయంలో మంత్రి పొంగులేటి విసిరిన సవాలును స్వీకరిస్తున్నానని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. అమృత్ పథకం టెండర్లలో తప్పు జరగలేదని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ విసిరారు. వెంటనే కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) లేదంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తెలంగాణభవన్‌లో ఆదివారం పార్టీ నేతలతో కలిసి › 3వ పేజీలో

## నేటినుంచి సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు

కాంగ్రెస్ మోసాన్ని ఎండగడతాం.. టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

సింగరేణిలో ఇదే అతి తక్కువ బోనస్: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ › 3

## దామగుండం కోసం మరో ఉద్యమం


రాడార్ కేంద్రం కోసం 12 లక్షల చెట్ల నరికివేత

జేఏసీ ధర్నాలో వక్తలు › 10

## హైదరాబాద్‌లో ఉగ్ర కలకలం

సిటీలో 6 నెలలుగా మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మకాం

స్వాతంత్ర్య దినోత్సవాల్లో భారీ విధ్వంసానికి కుట్ర › 8






రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి ధోకా ఇచ్చిన కాంగ్రెస్ సర్కారుపై రైతులు తమ నిరసనను మరింత తీవ్రతరం చేశారు. ఇప్పటికే వైవిధ్యంగా ఆందోళన చేపట్టిన రైతులు.. తాజాగా 'సెల్ఫీ ఫర్ రుణమాఫీ' పేరుతో వినూత్న ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఆదివారం సామాజిక మాధ్యమాల ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపేందుకు వీలుగా సెల్ఫీ వీడియోలు తీసుకుంటున్న సిద్దిపేట జిల్లా ధర్మారం రైతులు. › 3

## మూణ్నెళ్లుగా జీతాల్లేవ్!

- అన్ని ప్రభుత్వశాఖల్లోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల తండ్లాట
- ఎక్కే మెట్టు.. దిగే మెట్టు అన్నట్టుగా అధికారుల చుట్టూ ప్రదక్షిణలు
- అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్న దుస్థితి
- పండుగ ఎలా చేసుకోవాలంటూ నాన్‌రెగ్యులర్ సిబ్బంది ఆవేదన

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగుల పరిస్థితి దారుణంగా తయారైంది. దాదాపు సగటున 4-9 నెలలుగా వారికి వేతనాలు చెల్లించటం లేదు. ఇప్పటికే అందినకాడికి అప్పులు చేయగా, రాబోయే దసరా, దీపావళి పండుగలకు ఎట్లా వెళ్లదీయాలో అర్థంకాక ఆవేదన చెందుతున్నారు. జీతాలు ఇవ్వండి మహాప్రభో అంటూ సర్కారును వేడుకొన్నా ఆలకించని పరిస్థితి › 6వ పేజీలో



## తొలగిన 'గాంధీ' ముసుగు

- సీఎల్పీ సమావేశం సాక్షిగా బట్టబయలు › 5
- హాజరైన అరికెపూడి, ఫిరాయింపు ఎమ్మెల్యేలు
- సీఎంను కలిసేందుకే వచ్చారని దుద్దిళ్ల సమర్థన


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 74 | 120 | 206 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 142 | 234 |

Conditions Apply. Issued in the interest of consumers


## కాళేశ్వరమే జీవధార

- ఎత్తిపోతలతో నిరూపించిన కాంగ్రెస్
- పొన్నంది అవగాహనారాహిత్యం
- ఎల్లంపల్లిని తామే పూర్తి చేశామని మంత్రి చెప్పకోవడం విడ్డూరం
- బీఆర్‌ఎస్ హయాంలోనే ప్రాజెక్ట్ పూర్తి
- మాజీ మంత్రి హరీశ్‌రావు పంచ్

చిన్న భాగమైన మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగిపోతే.. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కుంగిపోయిందని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. ఇప్పుడు అదే కాళేశ్వరం వ్యవస్థను బ్రహ్మాండంగా వాడుకుంటున్నారు. › 3

- హరీశ్‌రావు



## జనాభాను లెక్కిస్తేనే బీసీ రిజర్వేషన్!

- త్వరలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు
- నాలుగోసారి గెలుపు కోసమే జమిలి పాటెత్తుకున్న మోదీ › 6
- 9 నెలల్లో ఒక్క సెలవూ తీసుకోలేదు
- సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి

## అంచనాల పద్దు నాకొద్దు..!

- చైర్మన్ పదవిని తిరస్కరించిన ఎమ్మెల్యే పద్మావతి
- డిప్యూటీ స్పీకర్ కావాలని డిమాండ్
- రాజగోపాల్‌రెడ్డిపై సీఎం ఆసక్తి › 9
- రేవంత్, ఉత్తమ్ మధ్య కోల్డ్‌వార్

